క్లుప్తంగా

బంద్ ప్రశాంతం



మూతబడిన వ్యాపార సముదాయాలు

తుక్కుగూడ: మున్సిపాలిటీ కేంద్రంలో బీజేపీ ఆధ్వర్యంలో చేపట్టిన బంద్ విజయవంతమైంది. మున్సిపల్ పరిధిలోని మంఖాల్, సర్దార్ నగర్ గ్రామాల్లో నిర్మించిన డబుల్ బెడ్రూం ఇళ్లు స్థానికులే ఇవ్వాలని డిమాండ్‌తో ఈ బంద్ చేపట్టారు. దీంతో పట్టణంలోని విద్యాసంస్థలు, వ్యాపార సముదాయాలను బంద్ చేయించారు. ఈ కార్యక్రమంలో పలువురు కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నరు.

వార్డు అభివృద్ధికి కృషి

కౌన్సిలర్ రవినాయక్



సీసీ రోడ్డు పనులను ప్రారంభిస్తున్న కౌన్సిలర్ రవినాయక్

తుక్కుగూడ: వార్డు అభివృద్ధికి తన వంతు కృషి చేస్తున్నానని కౌన్సిలర్ బాదావత్ రవి నాయక్ తెలిపారు. మంగళవారం మున్సిపాలిటీ పరిధిలోని 10వ వార్డులో హెచ్ఎండీఏ నిధులతో చేపట్టిన సీసీ రోడ్డు పనులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ.. విద్యాశాఖ మంత్రి పి.సబితారెడ్డి సహకారంతో అభివృద్ధి పనులు చేస్తునమన్నారు. హెచ్ఎండీఏ నిధులు కేటాయించిన మంత్రికి ఆయన ప్రత్యేక కృతజ్ఞతాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

నూతన కార్యవర్గం ఎన్నిక



భూపాల్‌రెడ్డి, అధ్యక్షుడు



ప్రభాకర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి

హస్తినాపురం: డివిజన్ పరిధిలోని పంచాయతీ రాజ్ టీచర్స్ కాలనీ ఫేజ్–1 కాలనీ సంక్షేమ సంఘం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షునిగా తూము భూపాల్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా సంతాపురం ప్రభాకర్‌రెడ్డి , కోశాధికారిగా కరుణాకర్‌రెడ్డి, ఉపాధ్యక్షుడిగా వై.ప్రభాకర్ రెడ్డి, ఎ.రాంరెడ్డి, సంయుక్త కార్యదర్శిగా లోకేశ్వర్‌రెడ్డిని కాలనీవాసుల ఎన్నుకున్నారు. అలాగే, సలహాదారులుగా ప్రభాకర్‌రెడ్డి, ఎస్. బాలేశ్వర్‌రావు, ఏవీ ప్రభాకర్‌రెడ్డి, బుచ్చిరెడ్డి, పుల్లయ్యను ఎన్నుకున్నారు.

భవన నిర్మాణ పనులు పూర్తిచేయాలి

ఆమనగల్లు: ఆమనగల్లు పట్టణంలో అసంపూర్తిగా ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాల భవన నిర్మాణ పనులను వెంటనే పూర్తి చేయాలని మండల ఎస్ఎస్‌యూఐ అధ్యక్షుడు ఫరీద్ డిమాండ్ చేశారు. మంగళవారం ఎస్ఎస్‌యుఐ ఆధ్వర్యంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల భవన నిర్మాణ పనులను పూర్తిచేయాలని ర్యాలీగా వెళ్లి.. తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఫరీద్ మాట్లాడుతూ కళాశాల భవన నిర్మాణ పనులు పూర్తి చేయడంలో ప్రజాప్రతినిధులు విఫలమయ్యారని ఆరోపించారు. ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ వెంటనే స్పందించి పనులు పూర్తి చేయించాలని ఆయన కోరారు. అనంతరం తహసీల్దార్ అనితకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎస్‌యూఐ నాయకులు మహేశ్, సిద్దు, శివ, రాజేశ్, విద్యార్థులు పాల్గొన్నారు.

పనిచేసే వారికే ఫలితం

మాజీ ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి



రంగారెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిన వివిధ పార్టీల కార్యకర్తలు

యాచారం: పార్టీ బలోపేతంపై దృష్టి పెట్టాలని, అధికారంలోకి వస్తే కష్టపడి పనిచేసిన వారినే గుర్తింపు ఇస్తామని మాజీ ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి హామీ ఇచ్చారు. మండలంలోని అయ్యవారిగూడెం, గునుగల్ తదితర గ్రామాలకు చెందిన పలువురు రంగారెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందని, అనేక సర్వేల్లో తేలిందని వెల్లడించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలుచేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై రాజీలేని పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. ప్రజా సమస్యలపై దృష్టి సారించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో యాచారం మండల పరిషత్ ఉపాధ్యక్షుడు శ్రీనువాస్‌రెడ్డి, నల్లవెల్లి ఎంపీటీసీ లక్ష్మీపతిగౌడ్, మాజీ వైస్ ఎంపీపీ రామకృష్ణ, మంతన్‌గౌరెల్లి మాజీ ఎంపీటీసీ అరవింద్‌నాయక్ తదితరులు ఉన్నారు.

అర్ధరాత్రి కుంగిన రహదారి

వాహనదారులను అప్రమత్తం చేసిన స్థానికులు

- త్రుటిలో తప్పిన ముప్పు
- తక్షణ మరమ్మతులకు ఎమ్మెల్యే ఆదేశం



కుంగిన రోడ్డును పరిశీలించి అధికారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

హయత్‌నగర్: అది నిత్యం వేలాది వాహనాలు రాకపోకలు సాగించే ప్రధాన రోడ్డు.. రాత్రి ఒక్కసారిగా కుంగిపోయి పెద్ద గొయ్యి ఏర్పడింది. వాహనదారులు అప్రమత్తం కావడంతో పెనుప్రమాదం తప్పింది. వివరాలు.. హయత్‌నగర్ నుంచి తొర్రూర్ వైపు వెళ్లే హయత్‌నగర్ పాత రోడ్డుపై సోమవారం రాత్రి సుమారు 10 గంటల ప్రాంతంలో ఒక ద్విచక్రవాహనం వెళ్తుండగా రోడ్డు కుంగింది. ఇది గమనించిన వాహనదారుడు వేగంగా ముందుకు వెళ్లడంతో పెనుప్రమాదం తప్పింది. కొద్ది సేపట్లోనే రోడ్డు కూలిపోయి గొయ్యి ఏర్పడింది. స్థానికులు ఇతర వాహనదారులు అప్రమత్తం చేసి ఆ రోడ్డుపై వెళ్లకుండా చేశారు. సమాచారం అందుకున్న స్థానిక కార్పొరేటర్ కళ్లెం నవజీవన్‌రెడ్డి వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్నారు. జీహెచ్ఎంసీ సిబ్బందిని ప్రమాద స్థలానికి పిలిపించి ప్రమాదాలు బారికేడ్లు ఏర్పాటు చేయించారు. రాక పోకలను నిలిపివేయడంతో మంగళవారం ఉదయం వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. నిత్యం వేల సంఖ్యలో వాహనాలు నడిచే ఈ రోడ్డును మూసివేయడంతో వాహనదారులకు దిక్కు తోచక హయత్‌నగర్ పాత గ్రామంలో నుంచి వెళ్లారు. వాహనాలు పెద్ద ఎత్తున కాలనీ అంతర్గత రోడ్ల సందుల నుంచి రావడంతో స్థానికులు ఏం జరిగింతో తెలియక స్థానికులు అయోమయానికి గురయ్యారు.

వెంటనే మరమ్మతు చేయండి: ఎమ్మెల్యే

రోడ్డు కృంగిన విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి మంగళవారం వాటర్ వర్క్స్ అధికాలరుతో కలిసి ఘటనా స్థలాన్ని సందర్శించి పరిస్థితిని సమీక్షించారు. గొయ్యి ఏర్పడిన చోట రోడ్డు కింద ఉన్న నీటి పైపులు ధ్వంసమయ్యాయని, వెంటనే మరమ్మతు చేయాలని అధికారులకు సూచించారు. అలాగే, రోడ్డు కృంగి పోయిన చోట చాంబర్‌ను ఏర్పాటు చేసి త్వరగా మరమ్మతు పనులు పూర్తి చేసి రాకపోకలను పునరుద్ధరించాలని ఎమ్మెల్యే ఆదేశించారు. కార్యక్రమంలో వార్‌వర్క్స్ మేనేజర్ శ్రీనివాస్‌రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

ఎందుకు ఇలా జరిగింది?

హయత్‌నగర్ నుంచి తొర్రూర్ వైపు వెళ్లే హయత్ నగర్ పాత రోడ్డు అడుగు భాగంలో వనస్థలిపురం నుంచి కుంట్లూరు వరకు సుమారు 7 కిలోమీటర్ల దూరం సీవరేజీ ట్రంకస్ లైన్ ఉంది. టంక్రస్ లైన్ నిర్మించినప్పుడు మ్యాన్‌హోళ్లు రోడ్డుకు సమాంతరంగా ఉండేవి. అయితే, ఆ రోడ్డుపై మళ్లీ.. మళ్లీ రోడ్డు వేయడంతో మ్యాన్‌హోళ్లు దాని అడుగుకు వెళ్లిపోయాయి. జలమండలి సిబ్బందికి మ్యాన్‌హోళ్లను శుభ్రం చేసేందుకు ఆస్కారం లేకపోవడంతో ట్రంకస్ లైన్‌లో చెత్తాచెదారం పేరుకుపోయి మురుగు సాఫీగా ముందుకు వెళ్లేందుకు వెళ్లడం లేదు. దీంతో ఆ నీటి ఒత్తిడికి బలహీనంగా ఉన్న మ్యాన్‌హోళ్ల నుంచి బయటకు పొంగి భూమి పొరల్లోకి చేరుతోంది. దీనిని ఎవ్వరూ గుర్తించలేదు. ఆ నీరు ఇటీవల హయత్‌నగర్ పాత రోడ్డులో కొన్ని చోట్లపైకి వచ్చింది. వర్షాలు కురుస్తుండటంతో స్థానికులు దానిని వర్షం నీరుగా భావించారు. ఇదే ప్రాంతంలో సోమవారం రాత్రి రోడ్డు కూలిపోయి పెద్దగొయ్యి ఏర్పడింది. ఇదిలా ఉండగా, కొన్ని రోజుల క్రితం ఈ ప్రాంతానికి కొంత దూరంలో మ్యాన్‌హోళ్లు ధ్వంసం కావడంతో రోడ్డు కుంగిపోయింది. రోడ్డు ఎత్తుగా ఉండటంతో ప్రస్తుతం జలమండలి అధికారులకు సీవరేజీ ట్రంకస్ లైన్ మ్యాన్‌హోళ్లను గుర్తించడం పెద్ద సమస్యగా మారింది.

ఉద్యోగాలు రెగ్యులరైజ్ చేయండి

కమిషనర్‌కు వినతిపత్రం అందజేసిన ఔట్ సోర్సింగ్ సిబ్బంది

బడంగ్‌పేట్: తమ ఉద్యోగాలను రెగ్యులరైజ్ చేయాలని కార్పొరేషన్‌లో విధులు నిర్వహిస్తున్న ఔట్ సోర్సింగ్ సిబ్బంది మంగళవారం కార్పొరేషన్ కార్యాలయం ఎదుట శాంతియుత నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వివిధ విభాగాల్లో కంప్యూటర్ ఆపరేటర్లు, బిల్ కలెక్టర్లు, కార్యాలయ సిబ్బంది. జవాన్లు, పారిశుద్ధ్య సిబ్బంది, వాటర్‌మెన్స్, ఎలక్ట్రీషియన్స్, వర్క్ ఇన్‌స్పెక్టర్లు, ఆఫీస్ అటెండర్లు, డ్రైవర్లుగా 20 నుంచి 30 ఏళ్లగా పనిచేస్తున్న 384 మంది విధులు నిర్వహిస్తున్నామన్నారు. గ్రామ పంచాయతీగా ఉన్న నాటి నుంచి కార్పొరేషన్‌గా అప్‌గ్రేడ్ అయ్యేంత వరకు అంకిత భావంతో పని చేస అవార్డులు తీసుకువచ్చామన్నారు. మా శ్రమను గుర్తించి తమ ఉద్యోగాలను రెగ్యులరైజ్ చేయాలని కోరారు. అనంతరం కమిషనర్ సుమన్‌రావుకు వినతిపత్రం అందజేశారు. 20వ తేదీలోగా ప్రభుత్వం నుంచి స్పందన లేకపోతే విధులను బహిష్కరించి నిరవధిక సమ్మె చేపడతామని హెచ్చరించారు.



కమిషనర్‌కు వినతిపత్రం అందజేస్తున్న ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు

బీజేపీ తీరు మార్చుకోవాలి

బీఆర్ఎస్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శులు అరవింద్, బాలకిషన్

తుక్కుగూడ: బీజేపీ నాయకులు వారిత తీరును మార్చుకోకుంటే ప్రజలే బుద్ధి చెబుతారని బీఆర్ఎస్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శులు అరవింద్, బాలకిషన్, మున్సిపల్ అధ్యక్షుడు లక్ష్మయ్య యాదవ్ హెచ్చరించారు. మంగళవారం వారు పార్టీ నాయకులతో మున్సిపాలిటీ కేంద్రంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మంత్రి సబితారెడ్డి నియోజకవర్గ అభివృద్ధికి పెద్దపీట వేస్తుండగా.. ప్రతిపక్షాలు ఓర్వలేక ఆరోపనలు చేస్తున్నారని విమర్శించారు. మంఖాల్, సర్దార్‌నగర్‌లో 2848 డబుల్ బెడ్రూం ఇళ్లను నిర్మిస్తే ఇప్పటి వరకు 2260 ఇళ్లను లబ్ధిదారులకు పంపిణీ చేశామన్నారు. ఇంకా 600 ఇళ్ల కేటాయింపు జరుగలేదన్నారు. జీహెచ్ఎంసీ నిధులతో నిర్మించిన ఇళ్లను నగరంలోని ఇతర నియోజకవర్గాల పేదలకు పంపిణీ చేస్తుంటే నాలుగు రోజులుగా బీజేపీ నాయకులు ధర్నాలు, నిరసనలు చేపట్టడం విడ్డూరంగా ఉందన్నారు. ఇప్పటికైనా తీరును మార్చుకోవాలన్నారు. ఈ సమావేశంలో పార్టీ కౌన్సిలర్లు రవినాయక్, సుమన్, నాయకులు లక్ష్మీనరసింహారెడ్డి, అంజయ్య, సప్పిడి రాజు, శ్రీకాంత్‌గౌడ్, బాట సురేశ్, ముప్పిడి శ్రీధర్‌గౌడ్, నాజర్‌ఖాన్, వీరేశ్‌గౌడ్, పద్మ, శ్రీలత, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు

‘డబుల్ బెడ్రూం’ సాధనకు ధర్నా

తుక్కుగూడ: మున్సిపాలిటీ పరిధిలోని మంఖాల్‌లో ప్రభుత్వం నిర్మించిన డబుల్ బెడ్రూం ఇల్లను స్థానికులకు కేటాయించాలని చేపట్టిన ధర్నా మంగళవారం 4వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా జేఏసీ సభ్యులు వార్డు కార్యాలయం ఎదుట వంటవార్పు చేసి నిరసన తెలిపారు. ఈ ధర్నాకు బీజేపీ నాయకులు తూళ్ల వీరేందర్‌గౌడ్, కాంగ్రెస్ నియోజకవర్గ సీనియర్ నాయకులు దేప భాస్కర్‌రెడ్డి హాజరై సంఘీభావం తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు.. న్యాయ పోరాటం వైపు తమ సంపూర్ణ మద్దతు ఉంటుందన్నారు. ఇప్పటికైన ప్రభుత్వం స్పందించి స్థానికులకు డబుల్ బెడ్రూం ఇళ్లు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జేఏసీ సభ్యులు, ఆయా పార్టీల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



మంఖాల్‌లో ధర్నా చేస్తున్న జేఏసీ నాయకులు

అంగన్‌వాడీలపై పనిభారం



కందుకూరు చౌరస్తాలో అంగన్‌వాడీల మానవహారం

సీఐటీయూ మండల కన్వీనర్ బాలరాజు

కందుకూరు: తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ అంగన్‌వాడీలు సీఐటీయూ ఆధ్వర్యంలో సమ్మె చేపట్టరు. మంగళవారం కందుకూరు తహసీల్దార్ కార్యాలయం నుంచి చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం శ్రీశైలం రహదారిపై మానవహారంగా ఏర్పడి రాస్తారోకో చేపట్టి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సీఐటీయూ మండల కన్వీనర్ బుట్టి బాలరాజు మాట్లాడారు. ఐసీడీఎస్ ఏర్పడి 48 ఏళ్లు గడుస్తున్నా అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్లను క్రమబద్ధీకరించకుండా పని భారం పెంచుతున్నారన్నారు. సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీలను మరిచారని విమర్శించారు. సమస్యలు పరిష్కరించకపోతే ఉద్యమాన్ని ఉధృతం చేయాల్సి వస్తుందని హెచ్చరించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు కె.సుమతి, షాజాహాన్, గోవిందమ్మ, వనజ, బాలమణి, శైలజ, స్వరూప, కవిత, స్వాతి, రాధిక, హెల్పర్లు లక్ష్మీ, స్వరూప, లక్ష్మమ్మ, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వం ఆదుకోవాలి



బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం చేస్తున్న అల్లాజీగౌడ్

కడ్తాల్: గౌడ కులస్తుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేయాలని కల్వకుర్తి నియోజకవర్గ గౌడసంఘం అధ్యక్షుడు అల్లాజీగౌడ్ ప్రభుత్వాన్ని కోరారు. గౌడ సంఘం నాయకుడు రావుల కిష్టయ్యగౌడ్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. మంగళవారం బాధిత కుటుంబాన్ని గౌడ సంఘం నాయకులతో కలిసి ఆయన పరామర్శించారు. ఈ సందర్భంగా ఆ కుటుంబానికి గౌడ సంఘం ఆధ్వర్యంలో రూ.5 వేలు ఆర్థిక సాయం అందజేశారు. అనంతరం అల్లాజీగౌడ్ మాట్లాడుతూ ఆపదలో ఉన్న గౌడ కులస్తులను ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కడ్తాల్, ఆమనగల్లు, కల్వకుర్తి మండలాల గౌడ సంఘం అధ్యక్షులు మాలే మల్లేశ్‌గౌడ్, నిరంజన్‌గౌడ్, దామోదర్‌గౌడ్, నాయకులు సుధాకర్‌గౌడ్, బాలస్వామిగౌడ్, రాజేందర్, బాలస్వామిగౌడ్, యాదయ్యగౌడ్, కేశవులుగౌడ్, శంకరయ్యగౌడ్ తదితరులు ఉన్నారు.

చర్యలు తీసుకోండి



ప్రతీమాసింగ్‌కు వినతిపత్రం అందజేస్తున్న టీయూపీఎస్ నాయకులు

ఇబ్రహీంపట్నం రూరల్: తప్పుడు ధ్రువపత్రాలను సమర్పించి బదిలీపై వచ్చిన ఉపాధ్యాయులపై చర్యలు తీసుకోవాలని టీపీయూఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి రమేశ్, రవి డిమాండ్ చేశారు. మంగళవారం జిల్లా అడిషనల్ కలెక్టర్ ప్రతీమాసింగ్‌కు వినతిపత్రం అందజేశారు. 2023 ప్రమోషన్లు, ప్రత్యేక కేటగిరి కింద లబ్ధిపొందేందుకు కొందరు ఉపాధ్యాయులు తప్పుడు ధ్రువీకరణ పత్రాలను సమర్పించారన్నారు. ఇలాంటి వారిని గుర్తించి, అర్హులకు న్యాయం చేయాలని కోరారు.

బీఆర్ఎస్ పాలనలో ఉపాధి కరువు

- నిరుద్యోగ భృతి వచ్చే వరకు మంత్రి సబితమ్మను నిలదీయాలి
- గడప గడపకు బీజేపీ కార్యక్రమంలో అందెల శ్రీరాములు

దిల్‌సుఖ్‌నగర్: డ్రగ్స్, మద్యంతో యువత, కుటుంబాలను సర్వ నాశనం చేస్తున్న బీఆర్ఎస్ సర్కార్‌కు గుడ్ బై చెప్పాలని మహేశ్వరం నియోజకవర్గం బీజేపీ ఇన్‌ఛార్జి అందెల శ్రీరాములు యాదవ్ అన్నారు. మహేశ్వరం నియోజకవర్గం ఆర్‌కేపురంలో కార్పొరేటర్ రాధా ధీరజ్‌రెడ్డి ఆధ్వర్యంలో చేపట్టిన గడప గడపకూ బీజేపీ కార్యక్రమం మంగళవారం ఆర్‌కేపురం డివిజన్‌లోని గ్రీన్ హిల్స్ కాలనీలో కొనసాగింది. ఈ సందర్భంగా అందెల శ్రీరాములు మాట్లాడుతూ, నియోజకవర్గంలో గల్లీకో బెల్ట్ షాపు, డ్రగ్స్ విచ్చలవిడిగా అమ్ముతున్నా మంత్రి సబితారెడ్డి సహా ప్రభుత్వ యంత్రాంగం కళ్లు మూసుకుందని ఆరోపించారు. బీఆర్ఎస్ పాలనలో ఉద్యోగాలు, ఉపాధి, నిరుద్యోగ భృతిలేక యువత ఇబ్బంది పడుతున్నా పట్టించుకోవడం లేదన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ధీరజ్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి పిట్ట ఉపేందర్ రెడ్డి, ఆర్‌కేపురం డివిజన్ అధ్యక్షుడు ముంతా రాములు, సిద్దూ ముదిరాజ్ పాల్గొన్నారు.

ఘనంగా రేణుకా ఎల్లమ్మ బోనాలు



రేణుక ఎల్లమ్మ బోనాల ఊరేగింపు

కడ్తాల్: మండల కేంద్రంలో రేణుక ఎల్లమ్మ బోనాల పండుగను మంగళవారం సాయంత్రం గ్రామ ప్రజలు అత్యంత భక్తి శ్రద్ధలతో వైభవంగా నిర్వహించారు. ఉత్సవాల్లో భాగంగా మహిళలు పసుపు కుంకుమలతో.. రంగరంగులతో బోనం కుండలను చూడ ముచ్చటగా అలంకరించారు. నెత్తిన బోనంతో ఊరేగింపుగా వెళ్లి అమ్మవారికి నైవేద్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. పాడి పంటలతో చల్లంగా చూడాలని వేడుకున్నారు. ఈ సందర్భంగా డప్పు దరువులు, యువకుల నృత్యాలు, పోతరాజుల విన్యాసాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లక్ష్మీనర్సింహారెడ్డి, ఎంపీటీసీ శ్రీనివాస్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ లక్ష్మయ్య, బీక్యానాయక్, రాఘవేందర్, బీచ్యానాయక్, నర్సింహ, రాంచందర్, మహేశ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యేక పూజలు

మండలంలో రేణుక ఎల్లమ్మ దేవత బోనాల ఉత్సవాలను పురస్కరించుకుని మంగళవారం స్థానిక సర్పంచ్ లక్ష్మీనర్సింహారెడ్డి ఆధ్వర్యంలో ప్రజాప్రతినిధులు, ఉత్సవ కమిటీ నాయకులు ఆలయంలో ప్రత్యేక పూజలు జరిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ఆధ్యాత్మిక కార్యక్రమాలతో గ్రామాల్లో ఐక్యత, స్నేహభావం పెంపొందుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కోఆప్షన్ సభ్యుడు జహంగీర్‌బాబా, మార్కెట్ డైరెక్టర్ లాయక్‌అలీ, పోచమ్మ ఆలయ చైర్మన్ సత్యంయాదవ్, మాజీ ఎంపీటీసీ లక్ష్మయ్య, నాయకులు నరేందర్‌రెడ్డి, మల్లేశ్‌గౌడ్, కరుణాకర్ ఉన్నారు.

గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి తోడ్పాటు



సీసీ రోడ్ల నిర్మాణ పనులు ప్రారంభిస్తున్న రాఘవేందర్‌రెడ్డి

కాంగ్రెస్ నాయకుడు రాఘవేందర్‌రెడ్డి

ఆమనగల్లు: గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో తోడ్పాటు అందిస్తున్నామని కాంగ్రెస్ నాయకుడు, ఆ సంస్థ చైర్మన్ రాఘవేందర్‌రెడ్డి తెలిపారు. ఆమనగల్లు మున్సిపాలిటీ పరిధిలోని జంగారెడ్డిపల్లి గ్రామంలో సీసీ రోడ్ల నిర్మాణానికి ఆయన వ్యక్తిగతంగా రూ.6 లక్షల నిధులు అందజేశారు. మంగళవారం గ్రామంలో రోడ్ల నిర్మాణ పనులు ప్రారంభించారు. అంతకు ముందు గ్రామంలోని హనుమాన్‌గుడి ప్రహరీ నిర్మాణానికి రూ.50 వేలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా రాఘవేందర్‌రెడ్డి మాట్లాడుతూ గ్రామాల్లో ప్రజల సమస్యల పరిష్కారానికి తనవంతుగా కృషి చేస్తున్నట్లు చెప్పారు. ఇప్పటికే అనేక గ్రామాల్లో ప్రజలకు రక్షిత తాగునీరు అందించడానికి ఆర్‌ఓ ప్లాంట్లు ఏర్పాటు చేసినట్లు తెలిపా రు. గ్రామాల్లో సొంత నిధులతో సీసీ రోడ్లు నిర్మించినట్లు ఆయన వివరించారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాములు, పట్టణాధ్యక్షుడు మానయ్య, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రాజశేఖర్, నాయకులు కృష్ణ, మైసయ్య, రవియాదవ్ పాల్గొన్నారు.

ఉచిత డ్రైవింగ్ లైసెన్స్ క్యాంపు

మాడ్గుల మండలం ఇర్విన్ గ్రామంలో ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత డ్రైవింగ్ లైసెన్స్ క్యాంపును రాఘవేందర్‌రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు దశపతిగౌడ్, శ్రీనివాస్‌గౌడ్, యాదయ్య, శివ, సమీర్, సలీం, కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

జైపాల్‌యాదవ్‌కు ఓటమి తప్పదు

- అవినీతి పాలనకు చరమగీతం
- కల్వకుర్తిలో కాషాయజెండా ఎగురవేస్తాం
- బీజేపీ సీనియర్ నేత ఆచారి



ఆమనగల్లులో మాట్లాడుతున్న ఆచారి

ఆమనగల్లు: మాయమాటలతో ప్రజలను మోసం చేస్తున్న ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్‌కు వచ్చే ఎన్నికల్లో ఓటమి తప్పదని జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యులు, బీజేపీ నాయకుడు ఆచారి హెచ్చరించారు. కల్వకుర్తి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడంలో ఆయన పూర్తిగా విఫలమయ్యారని విమర్శించారు. ఎన్నికలు సమీపిస్తుండటంతో ప్రజలను మభ్యపెట్టేందుకు ప్రయత్నిస్తున్నారని మండిపడ్డారు. మంగళవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ జైపాల్‌యాదవ్ నాలుగున్నరేళ్లుగా నిద్రమత్తులో ఉన్నారని, ఇప్పుడు నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తున్నానంటూ డ్రామాలు ఆడుతున్నారని విమర్శించారు. మూడు సార్లు ఎమ్మెల్యేగా పనిచేసిన ఆయన నియోజకవర్గానికి చేసిందేమీలేదన్నారు. గత ఎన్నికల్లో సీఎం కేసీఆర్ అనేక హామీలు ఇచ్చారని, ఇప్పటివరకు నెరవేర్చలేదని ఆరోపించారు.

హామీల అమలులో కేసీఆర్ విఫలం

తలకొండపల్లి: రాష్ట్రంలో అవినీతి పాలనకు చరమగీతం పాడుతామని బీజేపీ సీనియర్ నేత ఆచారి స్పష్టం చేశారు. సీఎం కేసీఆర్ పాలనలో రాష్ట్రం అప్పుల ఊబిలో కూరుకుపోయిందన్నారు. కల్వకుర్తిలో కషాయ జెండాను ఎగురవేస్తామని ధీమా వ్యక్తం చేశారు. మంగళవారం మండల కేంద్రంలో పార్టీ ముఖ్య నాయకులకు దిశానిర్దేశం చేశారు. అనంతరం ఆచారి మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి పార్టీ బలోపేతానికి కృషి చేయాలన్నారు. వచ్చే ఎన్నికల్లో కేంద్రం, రాష్ట్రంలో బీజేపీ అభ్యర్థులు అఖండ విజయం సాధించడం ఖాయమన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో కేసీఆర్ ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. తాను 40 ఏళ్లుగా ప్రజా ఉద్యమాల్లో పాలుపంచుకుంటున్నానని, ప్రజలకు సేవ చేసే నాయకులను ఎన్నుకోవాలన్నారు. కార్యక్రమంలో బీజేవైఎం రాష్ట్ర అదనపు కార్యదర్శి పాండు, బీజేపీ మండలాధ్యక్షుడు రవిగౌడ్, కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు శేఖర్‌రెడ్డి, హరికాంత్, పరమేశ్, రవి, శ్రీను, యాదయ్య, శాంతకుమారి, మహేశ్, కృష్ణ, పాండు, పాషా, బాలకృష్ణ, శివ, ఠాగూర్ తదితరులు పాల్గొన్నారు.